తెలుగు అనువాదం కేవలం అభ్యర్థుల సౌలభ్యం కోసం, అవగాహన కోసం మాత్రమే. ఇంగ్లీషు ప్రతిలోని సమాచారమే అధికారిక సమాచారం కాబట్టి ఇంగ్లీషు ప్రతిని కూడా చదవాలి.

చైర్మన్ కార్యాలయం
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

Rc. No. 208/R & T/Rect.1/2016

తేదీ : 19.12.2016

# పత్రికా ప్రకటన

పోలీసు విభాగంలో యస్‌సిటి సబ్ ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సివిల్),(స్త్రీలు, పురుషులు) 355 పోస్టులు, రిజర్వు సబినస్పెక్టర్ ఆఫ్‌పోలీస్ (ఏ.ఆర్) (స్త్రీలు, పురుషులు) 113 పోస్టులు, రిజర్వు సబినస్పెక్టర్ ఆఫ్ పోలీస్ (యస్ఏఆర్ సిపిఎల్) (పురుషులు) 09 పోస్టులు, రిజర్వు సబినస్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఏపియస్‌పి) 209 పోస్టులకోసం, ప్రిజన్స్ అండ్ కరక్షనల్ సర్వీసెస్ డిపార్టుమెంటులో డిప్యూటీ జైలరు (పురుషులు) 16 పోస్టులు, అసిస్టెంట్ మాట్రన్ (స్త్రీలు) 05 పోస్టుల రిక్రూట్‌మెంట్ కోసం స్త్రీ పురుష అభ్యర్థుల నుంచి నోటిఫికేషన్ Rc. No. 208/R & T/Rect.1/2016 తేదీ 17.09.2016న జారీ చేయడం జరిగింది.

2.ప్రిలీమినరీ రాత పరీక్ష 27.11.2016 తేదీన వివిధ కేంద్రాలలో జరిగింది. 52152 మంది అభ్యర్థులు ఈ పరీక్షలో క్వాలిఫై అయ్యారు. క్వాలిఫై అయిన అభ్యర్థులకు పి.ఎం.టి, పి.యి.టి టెస్టులు 4 చోట్ల అంటే విశాఖపట్నం, ఏలూరు, గుంటూరు, కర్నూలు కేంద్రాలలో క్రింది షెడ్యూలు ప్రకారం జరుగుతుంది.

| క్ర. సం | పరీక్షా కేంద్రం | పి.ఎం.టి./ పి.యి.టి. కేంద్రం | ప్రారంభతేదీ | ముగింపుతేదీ | అభ్యర్థుల సంఖ్య | మహిళా అభ్యర్థులు | మొత్తం అభ్యర్థులు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | విశాఖపట్నం | విశాఖపట్నం | 29.12.2016 | 11.01.2017 | 11935 | 1095 | 13030 |
| 2<br>3 | కాకినాడ<br>విజయవాడ | ఏలూరు | 29.12.2016 | 12.01.2017 | 12392 | 931 | 13323 |
| 4<br>5 | గుంటూరు<br>తిరుపతి | గుంటూరు | 29.12.2016 | 12.01.2017 | 14140 | 967 | 15107 |
| 6<br>7 | అనంతపురం<br>కర్నూలు | కర్నూలు | 03.01.2017 | 12.01.2017 | 10079 | 613 | 10692 |

3. ప్రిలిమినరీ రాతపరీక్ష ఫలితాలు అభ్యర్థులు దాఖలు చేసిన సమాచారాన్ని వెరిఫై చేయకుండానే ప్రకటించడం జరిగింది కాబట్టి అభ్యర్థులందరు రిక్రూట్‌మెంటులో కొనసాగడానికి అంటే పి.ఎం.టీ./పి.యి.టి. టెస్టులో పాల్గొనడం అన్నది ఒరిజినల్ సర్టిఫికేట్లన్నీ, అంటే యస్‌యస్‌సీ సర్టిఫికేటు, విద్యార్హతల సర్టిఫికేట్లు, కులధృవీకరణ పత్రం, నేటివిటీ సర్టిఫికేటు, మాజి సైనికోద్యోగి సర్టిఫికేటు తదితర సర్టిఫికేట్లన్నీ, వయోపరిమితి సడలింపులకు, రిజర్వేషన్లకు అవసరమైన సర్టిఫికేట్లన్నఈ సమర్పించవలసి ఉంది. ప్రిలిమినరీ రాతపరీక్ష తర్వాత అవసరమైన సంబంధిత కులధృవీకరణ పత్రం లేదా మాజీసైనికోద్యోగి పత్రం వగైరా సర్టిఫికేట్లు లేకపోతే పి.ఎం.టీ, పి.యి.టి.లలో పాల్గొనే అనుమతి లేదు. అలాంటి అభ్యర్థిని తిరస్కరించడం జరుగుతుంది. సర్టిఫికేట్లు దాఖలు చేయడానికి వ్యవధి కోరే విజ్ఞప్తులేవీ స్వీకరించబడవు. అదేవిధంగా, పి.ఎం.టీ., పి.యి.టి. కేంద్రాన్ని మార్చుమని కోరే విజ్ఞప్తులు కూడా స్వీకరించబడవు. ఎందుకంటే, రాతపరీక్ష సందర్భంగా తీసుకున్న బయోమెట్రిక్ డాటాతో వారి ధరఖాస్తును అనుసంధానించడం జరిగింది. పి.ఎం.టీ., పి.యి.టి. హాల్ టిక్కట్టును అభ్యర్థులు 22.12.2016 తర్వాతి నుంచి వెబ్‌సైటు recruitment.appolice.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు ఆన్‌లైన్ అప్లికేషను ఫారం 2 కూడా దాఖలు చేయవలసి ఉంది. అందులో రేంజ్ ప్రిఫరెన్సులు తదితర వివరాలు ఇవ్వవలసి ఉంది. ఈ వివరాలు ఆన్‌లైన్ అప్లికేషను ఫారం 1లో ఇవ్వలేదు. స్టేజ్ 2 ఆన్‌లైన్ అప్లికేషను ఫారం కూడా వెబ్ సైటులో 22.12.2016 నుంచి అందుబాటులో ఉంది. ఈ అప్లికేషను ఫారం అభ్యర్థులు వెంటనే పూర్తిచేసి దాని కాపీ పి.ఎం.టీ., పి.యి.టి. టెస్టులకు వస్తున్నప్పుడు తమతో తీసుకురావాలి.

4. పి.ఎం.టీ., పి.యి.టి. టెస్టులు రెండు దశలుగా జరుగుతాయి. ఒకేరోజున ఈ రెండు దశలు జరుగుతాయి. మొదట ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టు అంటే ఎత్తు, ఛాతీ, బరువు తీసుకోవడం జరుగుతుంది. ఆ తర్వాత 1600 మీటర్ల పరుగు ఉంటుంది. 1600 మీటర్ల పరుగులో క్వాలిఫై అవ్వడం తప్పనిసరి. పి.ఎం.టీ.లో క్వాలిఫై కాలేకపోయిన వారు అప్పీలు చేసుకోవచ్చు. చివరి రోజున ఈ అప్పీలును పరిశీలించడం జరుగుతుంది. పి.ఎం.టీ.లో క్వాలిఫై అయినప్పటికీ 1600 మీటర్ల పరుగులో క్వాలిఫై కాలేకపోతే అభ్యర్థిని తిరస్కరించడం జరుగుతుంది. పి.ఎం.టీ, 1600 మీటర్ల పరుగులో క్వాలిఫై అయినవారు వెరిఫికేషన్ ఆఫ్ సర్టిఫికేట్స్, 100 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్‌లలో పాల్గొనాలి. యస్.ఐ.(సివిల్) కోసం లేదా డిప్యూటీ జైలర్ లేదా అసిస్టెంట్ మాట్రన్ పోస్టుల కోసమే ధరఖాస్తు చేసినవారు 1600 మీటర్ల పరుగుతో పాటు మరొక్క ఈవెంట్‌లో అంటే 100 మీటర్ల పరుగుకాని, లేదా లాంగ్‌జంప్‌కాని ఏదో ఒకదానిలో క్వాలిఫై అయితే చాలు. కాని రిజర్వు యస్.ఐ. (ఏ.ఆర్./ యస్ఏఆర్ సిపిఎల్/ ఏపియస్‌పి) పోస్టులకు కూడా ధరఖాస్తు చేసినవారు మూడు ఈవెంట్లలోను పాల్గొనాలి. వారి ప్రతిభ ఆధారంగా మార్కులు ఇవ్వబడతాయి. బ్రేక్ సమయంలో సర్టిఫికేట్ల వెరిఫికేషన్ జరుగుతుంది. ఫైనల్ రాతపరీక్షలో నాలుగు పేపర్లు ఉంటాయి. ఫైనల్ రాతపరీక్ష 18.02.2017, 19.02.2017 తేదీలలో జరుగుతుంది. ప్రతిరోజు రెండు సెషన్లు ఉదయం 10గం. నుంచి మధ్యాహ్నం 1గం. వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2.30గం. నుంచి సాయంత్రం 5.30గం. వరకు రెండవ సెషన్ జరుగుతుంది. విశాఖపట్నం, విజయవాడ, కర్నూలు మూడు కేంద్రాలలో ఫైనల్ రాతపరీక్ష ఉంటుంది. ఏవయినా వివరాలను మార్చాలనుకుంటే అప్లికేషను ఫారం 2 దాఖలు చేస్తున్నప్పుడు చేయవచ్చు.

అతుల్ సింగ్ ఐ.పి.యస్
చైర్మన్
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్